# భవిషత్తులో జరుగబోయే విషయాలను యేసుక్రీస్తు యోహానుకు చూపించాడు

పిల్లలకు బోధించేవారు R4b పాఠాన్ని అధ్యయనం చేయాలి

**1. ప్రకటన గ్రంథం బోధించడానికి దేవుని వాక్యధ్యానం మరియు ప్రార్థనల ద్వారా సిద్ధంకండి.**

**ప్రార్థన :** యేసయ్యా, నీవు విశ్వమంతటికీ ప్రభువువు. ఎంత మూల్యం చెల్లించవల్సివచ్చినా నిన్ను సేవించడానికి నాకు మరియు ఈ విశ్వాసులందరికి సహాయం చేయి. మరియు నీ రాకడ కొరకు ధన్యకరమైన నిరీక్షణతో ఎదురుచూడడానికి సహాయం చేయి.

**గమనిక :** ప్రకటన గ్రంథంలో అనేక గుర్తులున్నాయి. వాటిలో అధిక భాగం పాతనిబంధన నుండి తీసుకోబడ్డాయి. ప్రవచనాలన్నింటిని క్రీస్తు ఏ విధంగా నెరవేర్చాడో క్రొత్త నిబంధన తెలుపుతుంది. శ్రమలననుభవిస్తున్న క్రైస్తవులు క్రీస్తు తిరిగి వచ్చేంత వరకు ఆయనకు నమ్మకంగా ఉంటూ విశ్వాసంలో నిలిచి ఉండాలని ప్రకటన గ్రంథం బోధిస్తుంది.



ఈ వారంలో ప్రటన గ్రంథం చదవండి. క్రింద ఇవ్వబడిన క్రమాన్ని పాటించండి. పరలోకంలోకి చూస్తూ ఈ భూమిమీద ఎలా జీవించాలో తెలుసుకోవడానికి ఈ గ్రంథం మనకు సహాయం చేస్తుంది.

**మొదటి రోజు**

పరలోకంలోని క్రీస్తును గూర్చి ఈ క్రింది సందేశాలలో కనుక్కోండి.

**1:1-9** ఈ లోకంలో మన కొరకు క్రీస్తు చేసిన కార్యం.

**1:10-19** పరలోకంలో మన కొరకు క్రీస్తు చేసిన పని.

**2:1-3:22** ఈ లోకంలోని విశ్వాసులతో యేసు ఏం చెప్తున్నాడు (7 సంఘాలు)

**4:1-5:14** పరలోకంలోనున్న క్రీస్తుతో విశ్వాసులేమంటున్నారు.

**రెండవ రోజు**

క్రీస్తు కొరకు జీవించడమంటే ఏమిటో ఈ క్రింది సందేశాలలో కనుక్కోండి.

**6:1-17** పరలోకంలో ఏది నిర్ణయించబడిందో అదే ఈ భూమిమీద జరుగుతుంది (7 ముద్రలు)

**7:1-8** భూమిమీద క్రీస్తు కొరకు విశ్వాసులు ఏం చేస్తారు. (12 గోత్రాలు)

**7:9-8:6** విశ్వాసుల కొరకు క్రీస్తు పరలోకంలో ఏం చేశాడు.

**మూడవ రోజు**

దేవుడిచ్చే తీర్పును గూర్చి క్రింది సందేశాలలో కనుగొనండి,

**8:7-9:21** భూమి మీద జరుగబోయే అతి భయంకర సంఘటనలు (7 బూరలు)

**10:1–11:2** పరలోకములో జరగబోయే అద్భుతమైన విషయాలు (7 ఉరుములు)

**11:3–14** భూమిపైనున్న నమ్మకమైన విశ్వాసులపట్ల దుష్టులు ఏం చేస్తారు. (ఇద్దరు సాక్షులు)

**11:15–19** దుష్టులపట్ల పరలోకం ఎలా స్పందిస్తుంది.

## నాల్గవ రోజు

ఆత్మీయపోరాటమంటే ఏమిటో ఈ సందేశాలలో చూడండి.

**12:1–12** పరలోకంలో మంచి చెడుల మధ్య పోరాటం.

**12:13–17** భూమిమీద మంచి చెడుల మధ్య పోరాటం.

**13:1–10** భూమి మీద విశ్వాసులకు వ్యతిరేకంగా రాజకీయ శక్తి (రెండు క్రూర మృగాలు).

**13:11–18** భూమిమీది విశ్వాసులకు వ్యతిరేకంగా ఆత్మీయశక్తి.

## ఐదవ రోజు

క్రైస్తవులుగా శ్రమపడుట అంటే ఏమిటో క్రింది సందేశాలలో చూడండి.

**14:1–5** శ్రమనొందిన విశ్వాసులు పరలోకంలో ప్రవేశించుట.

**14:6–12** పరలోకం నుండి భూలోకానికి వచ్చిన శక్తిగల దూతలు.

**14:13–18** పరలోకంలో దేవుడు నిర్ణయించేది.

**14:19–20** భూమిమీద దేవుడు చేసేది (7 దూతలు)

క్రీస్తు తిరిగి వచ్చుటను గూర్చి క్రింది సందేశాలలో చూడండి.

**15:1–8** తీర్పును గూర్చి దేవుడు పరలోకంలో ఎలా నిర్ణయిస్తాడు.

**16:1–21** దేవుడు భూమిమీదికి తీర్పు ఎలా తెస్తాడు.

**17:1–18:3** భూమిమీది శక్తిగల రాజ్యాలు ఎలా కూలిపోతాయి (ఏడుగురు రాజులు)

**18:4–8** దేవుడు పరలోకం నుండి శక్తిమంతులను ఎలా ఖండిస్తాడు.

**18:9–24** దేవుడు అంతిమ శిక్షను భూమిమీదికి ఎలా తెస్తాడు.

**19:1–10** దేవుడు అంతిమ విజయాన్ని పరలోకం నుండి ఎలా తెస్తాడు.

## ఆరవ రోజు

క్రీస్తు యొక్క శాశ్వత రాజ్యమును గూర్చి ఈ సందేశాలలో చూడండి.

**19:11–18** క్రీస్తు ఏ విధంగా పరలోకంలో రాజుగా ఏలుతాడు.

**19:19–21** క్రీస్తు భూమిమీద ఏ విధంగా విజయుడయ్యాడు.

**20:1–3** పరలోకపుశక్తి సాతానును ఏ విధంగా బంధిస్తుంది.

**20:4–10** క్రీస్తుశక్తి ఈ లోకాన్ని ఏ విధంగా ఏలుతుంది. (మొదటి పునరుత్థానం)

**20:11–17** దుష్టులందరికి దేవుడు పరలోకం నుండి ఎలా తీర్పు తీరుస్తాడు (2వ మరణం)

**21:1–8** భూమి మీది నీతిమంతులందరికి దేవుడు ఏ విధంగా ప్రతిఫలమిస్తాడు.


**ఏడవ రోజు**

ఈనాటి ప్రజలకు సందేశాలను చూడండి.

**21:9–27** విశ్వాసులకు పరలోకపు వాగ్ధానాలు.

**22:1:5** భూమిమీద ఉన్న దుష్టులకు హెచ్చరికలు.

**ప్రకటన గ్రంథంలోని ప్రధాన సంఘటనలు**




**2. మీ తోటిపనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలు రూపొందించుకొండి.**

శ్రమలలోనున్న విశ్వాసులను లేదా శోధనలననుభవిస్తున్న వారిని దర్శించండి వారికి నిశ్చయతనిచ్చే ఈ ఏడు వాగ్ధానాలు చదివి వినిపించండి. ప్రకటన గ్రంథం నుండి : **ప్రకటన 2:10; 3:10; 7:14; 13:10; 14:12; 20:4 మరియు 21:7.**

క్రైస్తవులకెప్పుడూ సమస్యలుంటాయి కాని ఆయనకు నమ్మకంగా ఉన్నట్టయితే క్రీస్తు మనకు తగిన ప్రతిఫలమిస్తాడని వివరించండి.

నూతన నాయకులకు నీవు శిక్షణనిస్తున్నట్టయితే, ప్రకటన గ్రంథం వివరించడానికి క్రింది సూత్రాలు వారికి వివరించండి.

- పాతనిబంధనలోని గుర్తుల భావాన్ని తెలుసుకోవాలి.
- ప్రకటన గ్రంథంలో వాడబడి, బైబిల్‌లోని ఇతర భాగాలలో వివరించబడిన గుర్తుల అర్థాన్ని వివరించండి.
- ఈ గ్రంథంలో వివిధ రూపాలు మరియు చిత్రాలు వివరించబడ్డాయి. మనం శ్రమలననుభవిస్తున్నప్పుడు కూడ దేవుడు ఈ లోకానికి అధికారిగా ఉన్నాడని అవి మనకు వివరిస్తాయి.
- గ్రంథంలోని ప్రతిభాగం క్రైస్తవులు క్రీస్తుకు లోబడడానికి మరియు పరలోకం కొరకు నిరీక్షించడానికి ఎలా సహాయపడుతుంతో గమనించాలి.
- గ్రంథం బోధించే విషయాలను క్రైస్తవులకు అన్వయించండి.

**3. మీ తోటి పనివారితో కలిసి ఆరాధన కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రకటన గ్రంథం నుండి ఒక అధ్యాయం చదవండి (బహుశా 7వ అధ్యాయమైతే మంచిది) లేదా మరెవరైనా అందరికీ చదివి వినిపించేలా చూడండి.

గ్రంథాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో వివరించండి. విశ్వాసులంతా దానిలోని సత్యాలు తమ కెలా అన్వయించబడతాయో చర్చించాలి. పిల్లలు తాము సిద్ధం చేసుకొన్న అంశాలను ప్రదర్శించేలా చూడండి.

**ప్రభురాత్రి భోజనం** అన్వయించడానికి ప్రకటన 1:17 మరియు 18 చదవండి. యేసు మరణం మరియు పునరుత్థానం మనకు ఇప్పుడు మరియు ఎన్నటెన్నటికీ జీవాన్ని దయచేసిందని వివరించండి. రొట్టె విరుచుట, ప్రభువు బల్లలో పాలుపొందుటవల్ల ఈ సత్యాలను మనం జ్ఞాపకం చేసుకోవడం జరుగుతుందని చెప్పాలి.

ముగ్గురు లేదా నలుగురు ఒక గుంపుగాచేరి ఒకరి అవసరతలనొకరు తెలుసుకొండి నమ్మకంగా జీవించడానికి ఒకరి నొకరు ప్రోత్సహించుకొండి మరియు ఒకరికొరకొకరు ప్రార్థన చేయండి. అందరు కలిసి ప్రకటన 19:10 **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net